తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
19 అక్టోబర్ 2026
పేజీలు : 8
Follow :

# అంబరాన్నంటిన పూల సంబురం

○ ఆకట్టుకున్న తీరొక్క పూల బతుకమ్మలు ○ ఎటు చూసినా సందడి వాతావరణం



హుజూరాబాద్, అక్టోబర్ 18 (జనంసాక్షి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన బతుకమ్మ వేడుకల్లో చివరి రోజైన సద్దుల బతుకమ్మ సంబరాలు ఆదివారం అంబరాన్నంటాయి. హుజూరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని చెల్పూర్, కుర్మపల్లి, జూపాక, దమ్మక్కపేట, సింగాపూర్, పోతిరెడ్డిపేట, కొత్తపల్లి, పెద్దపాపయ్యపల్లి తదితర గ్రామాలు పూలవనాలను తలపించాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆడపడుచులు అందంగా ముస్తాబై, రంగురంగుల పూలతో బతుకమ్మలను సుందరంగా పేర్చారు. అనంతరం స్థానిక దేవాలయాలు, చెరువులు, ఆటస్థలాల వద్దకు చేరుకుని బతుకమ్మలను ఒకచోట చేర్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 'బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. చిత్తు చిత్తుల బొమ్మ..' అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. దీంతో పట్టణంతో పాటు గ్రామాల్లోనూ ఎటుచూసినా పండుగ సందడి కనిపించింది. చిన్నాపెద్దా తేడా లేకుండా మహిళలు, యువతులు, చిన్నారులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరగా 'పోయిరా గౌరమ్మ.. మళ్లీ వచ్చే ఏడాది రావమ్మా..' అంటూ బతుకమ్మలకు వీడ్కోలు పలికారు. బతుకమ్మల నిమజ్జనం అనంతరం 'ఇచ్చుకుంటినమ్మ వాయినం.. పుచ్చుకుంటినమ్మ వాయినం..' అంటూ వెంట తెచ్చుకున్న ప్రసాదాలను పరస్పరం పంచుకుని



పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

**మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు**

బతుకమ్మల నిమజ్జనం సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేశారు. సద్దుల బతుకమ్మ వేడుకలు హుజూరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.



## కోరుట్ల పట్టణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ వేడుకలు

18 జనం సాక్షి జగిత్యాల జిల్లా క్రైమ్
జగిత్యాల జిల్లాలోని కోరుట్ల పట్టణంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

వార్తా లోపలి పేజీలో

## ఢిల్లీ హాఫ్ మారథాన్‌లో మెడల్ సాధించిన జిల్లా కానిస్టేబుల్ మహిపాల్

వార్తా లోపలి పేజీలో

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల ,మంత్రి పొన్నం ప్రభాకర్

## మానేరు నదిలో కుటుంబ సభ్యులతో బతుకమ్మల నిమజ్జనం

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 18 (జనంసాక్షి) : నగరంలోని రాంనగర్‌లో గల మార్క్‌ఫెడ్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మహిళలతో ఉత్సాహంగా వేడుకలను జరుపుకొన్నారు. అనంతరం సప్తగిరి కాలనీ సమీపంలోని మానేరు నది వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. బతుకమ్మ



పండుగ ప్రజల్లో ఐక్యతను, సాంస్కృతిక వారసత్వంపై గౌరవాన్ని పెంపొందిస్తుందని ఈ సందర్భంగా వేడుకల సందడి చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్, కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

○లోయర్ మానేరు డ్యాం పూలవనంగా మారింది
○విద్యుత్ దీపాలకాంతుల వెలుగులో మానేరు డ్యాం
○ గౌరీ మాత ఊరేగింపు







కరీంనగర్ బ్యూరో, బుర్ర పరశురామ్ అక్టోబర్ 18 (జనంసాక్షి) : కరీంనగర్ ఎల్. ఎం. డి. పూలవనంలా మారిపోయింది. కరీంనగర్లో 9 రోజులలో సద్దుల బతుకమ్మ వేడుకలు జరుగుతున్న క్రమంలో ( కొన్ని ఏరియాలలో ఏడు రోజుల్లో, మరికొన్ని ఏరియాలలో తొమ్మిది రోజులలో) తల్లిగారింట్లో, అత్తగారింట్లో సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించుకునేందుకు మహిళలకు అవకాశం ఉంటుంది. కరీంనగర్ లో శ్రీ మహాలక్ష్మి దేవాలయం సన్నిధిలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరానంటాయి. శనివారం పట్టణములోని పలు కూడలిలోని ఆడపడుచులు బతుకమ్మ ఆట,పాటలతో మార్మోగాయి. బతుకమ్మ తెప్పపై ప్రతిష్టించబున్న గౌరీమాతను శ్రీ మహాలక్ష్మి దేవాలయం నుండి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు తదితరులతో మేళతాళాలతో ఊరేగింపుగా బతుకమ్మ తెప్ప ఎల్.ఎం.డి. వద్దకు తరలించారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ... కరీంనగర్ లో జరిగే సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లు ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. కరీంనగర్ లో 9 రోజులకు బతుకమ్మ పండుగ జరుకోవడం రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత ఉందన్నారు. ఇక్కడికి వచ్చిన కోడళ్లు, ఇక్కడి ఆడ బిడ్డలు తమ పుట్టినింట, మెట్టినింట బతుకమ్మ పండుగ జరుపుకుంటరన్నారు. ప్రకృతి ఆరాధ్య పండుగ మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగన్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ... కష్టసుఖాలనూ, ప్రేమ ఆప్యాయతల్నీ బతుకమ్మ పాటలుగా మేళవించడం అందులో భాగమన్నారు.పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగని, నగర పాలక సంస్థ పక్షాన పట్టణంలో సద్దుల బతుకమ్మకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. మహిళలు ఉదయం నుండి మార్కెట్లో పలు రకాల పూలను కొనుగోలు చేశారు. వీటిలో ప్రత్యేకంగా తంగేడు, గునక, చిట్టి చామంతి, పట్టు కుచ్చు, బంతి, చామంతి, గడ్డి పువ్వు తదితర పూలను కొనుగోలు చేసి నియమ నిష్టలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మను పేర్చిన పిదప పసుపుతో గౌరమ్మను తయారుచేసి తమ ఇంటిలోని దేవుడి ముందు బతుకమ్మను ఉంచారు. సాయంత్రం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్ని ప్రతిబింబించే విధంగా తమ నిత్య జీవితంలో కష్టసుఖాలను పాటలుగా మార్చి ఆడుతూ పాడారు. మహిళలు పలు కూడళ్లలో గుమి కూడి ఆటపాటలతో సంబరాలు నిర్వహించుకున్నారు. పట్టణంలోని రహదారులన్నీ లోయర్ మానేర్ డ్యాం లోని బతుకమ్మ తెప్ప వైపు బతుకమ్మలతో మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ తెప్పల్లో, లోయర్ మానేర్ డ్యాం లో నిమజ్జనం చేశారు. పోయిరా గౌరమ్మ... పోయిరావమ్మా... అంటూ బతుకమ్మలకు ఘనంగా వీడ్కోలు పలికారు. లోయర్ మానేరు డ్యాం లో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా మూడు కోట్ల రూపాయలతో ఏర్పాట్లు నిర్వహించారు. మహిళల రాక కోసం ప్రత్యేక స్వాగత తోరణాలు, బతుకమ్మ తెప్ప వరకు రహదారిపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. బతుకమ్మలతో వస్తున్న మహిళలపై పూల వర్షం కురిపించారు. నిమజ్జనం వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వేదిక ఏర్పాటు చేసి మహిళలు బతుకమ్మలను నిమజ్జనం తీసుకొస్తున్న వారికి ప్రత్యేక ఆహ్వానం పలికారు.

**ఇస్తినమ్మ వాయినం..**

**పుచ్చుకుంటి వాయినం...**

బతుకమ్మలతో నిమజ్జనానికి తరలి వచ్చిన మహిళలు తమ ఇంట్లో తయారుచేసిన గౌరీదేవిని అర్చించి నిమజ్జన అనంతరం ఆడపడుచులు పసుపు కుంకుమలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. సనాతనంగా వస్తున్న సాంప్రదాయం ఇక నిమజ్జనానికి తమ వెంట తెచ్చుకున్న పిండి పదార్థాలు ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకున్నారు. లోయర్ మానేరు డ్యాం లో బతుకమ్మ నిమజ్జనం చేసిన అనంతరం మహిళలు శ్రీ మహాలక్ష్మి ఆలయంలో అమ్మవార్లను దర్శించుకుని ఆలయ ఆవరణలో మహిళలు కోలాటాలు, యువతుల దండియా నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# కోరుట్ల పట్టణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ వేడుకలు

కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం, డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహం సమీపంలో పలు వీధుల గుండా మహిళలు చిన్నారులు బతుకమ్మలను రకరకాల పూలతో పేర్చి బతుకమ్మ పాటలు ఆడుతూ పాడుతూ నృత్యాలు చేస్తూ సామూహికంగా వేడుకలు నిర్వహించారు. చిన్నారులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు. రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో పాటలు పాడుకుంటూ నృత్యాలు చేస్తూ సామూహికంగా ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ వేడుకల్లో సీఐ కొమ్ము తిరుపతి ఆధ్వర్యంలో కోరుట్ల కథలాపూర్ ఎస్సైలు శ్యామ్ రాజ్, రవి కిరణ్ కుమార్ బందోబస్తును ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేశారు. మున్సిపల్ ఆధ్వర్యంలో త్రాగునీటిని పలు కూడలిలో ఏర్పాటు చేశారు. బతుకమ్మ వేడుకలు వాగు వద్ద ఆడపడుచులు గౌరమ్మ వేడుకలను తిరక్క పూలతో అలంకరించి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..... రామ రామ ఉయ్యాలో, చిత్తు



చిత్తుల బొమ్మ... పలు ఆటలతో పట్టణంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా వైభవంగా నిర్వహించారు.







## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ

### గంగారం లో ఘనంగా నూతన బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు

**వీణవంక అక్టోబర్ 18 (జనం సాక్షి)**

వీణవంక మండలంలోని గంగారం గ్రామంలో దాతలు నూతనంగా ఏర్పాటుచేసిన బతుకమ్మ విగ్రహాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకంగా నిలుస్తున్నదని,సద్దుల బతుకమ్మ,దసరా పండుగలకు తెలంగాణ ప్రజల జీవితాల్లో ప్రత్యేక స్థానం ఉందన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ఐక్యతకు ప్రకృతితో ముడిపడిన జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మ విగ్రహ దాతలు మాజీ సర్పంచ్ పుల్లూరి కుమార్,నల్ల రవీందర్ రెడ్డి,గుండెపు కోమల్ రెడ్డి,పుల్లూరి సంపత్,రామ్ రెడ్డి,రాజిరెడ్డి,నాగేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,శ్రీను, రామకృష్ణారెడ్డి, నవీన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి,రాజు యాదవ్, కోమల్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు చిన్నాల ఐలయ్య యాదవ్, గంగాడి తిరుపతిరెడ్డి,కొమ్మిడి రాకేష్ రెడ్డి, పంజాల సతీష్,నల్లగొని సతీష్, మండల నాయకులు గ్రామ ప్రజలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ హాఫ్ మారథాన్‌లో మెడల్ సాధించిన జిల్లా కానిస్టేబుల్ మహిపాల్



**జక్రాన్ పల్లి/సిరికొండ అక్టోబర్ 18 జనం సాక్షి:**

ఢిల్లీలో నిర్వహించిన వేదాంత ఢిల్లీ హాఫ్ మారథాన్‌లో నిజామాబాద్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ పిల్లి మహిపాల్ ప్రతిభ చాటాడు. జక్రాన్ పల్లి మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన మహిపాల్ ఈ మారథాన్‌లో పాల్గొని 2 గంటల 12 నిమిషాల్లో పరుగు పూర్తి చేసి మెడల్ అందుకున్నాడు. తన పట్టుదల, క్రమశిక్షణతో మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేసి తన సత్తా చాటాడు. పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహిపాల్, విధి నిర్వహణతో పాటు శారీరక దృఢత్వానికి ప్రాధాన్యమిస్తూ మారథాన్‌లో పాల్గొనడం విశేషం. నిరంతర సాధన, పట్టుదలతో హాఫ్ మారథాన్‌ను పూర్తి చేసి పతకాన్ని అందుకోవడం ఆయన క్రీడాస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. పడకల్ గ్రామానికి చెందిన మహిపాల్ వేదాంత ఢిల్లీ హాఫ్ మారథాన్‌లో మెడల్ సాధించడంతో స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. ఆయన విజయంపై పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

### మునిపల్లి బీసీ కాలనీలో వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

### యజ్ఞం, అన్న ప్రసాద వితరణలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

జక్రాన్ పల్లి మండలంలోని మునిపల్లి గ్రామ బీసీ కాలనీలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. యజ్ఞ కార్యక్రమంతో బీసీ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మునిపల్లి గ్రామ సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ అనంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల నిర్వహణలో కమిటీ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు.





## మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

### వీణవంక లోఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న యఫ్ టీవీఅధినేత పాడి ఉదయ్ నందర్ రెడ్డి

**వీణవంక అక్టోబర్18(జనంసాక్షి)**

వీణవంక మండల కేంద్రంలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలలో యఫ్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి హాజరై మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యములో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్,ఎస్ఐ ఆవుల తిరుపతి,పోలీస్ సిబ్బంది తలు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 ( జనం సాక్షి )**



జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో షబ్బీర్ ఫౌండేషన్, దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలను కులమతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజలంతా శాంతియుతంగా, ఐకమత్యంతో కలిసిమెలిసి ఉన్నప్పుడే సమసమాజం శాంతిభద్రతలతో, ధర్మ పరిరక్షణతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆకాంక్షించారు. దసరా ఉత్సవాలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచనల మేరకు తాగునీరు, భద్రత తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఉత్సవాల్లో ప్రత్యేకంగా లేజర్ షోతో పాటు భారీ ఎత్తున బాణసంచా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా ఇందిరాగాంధీ స్టేడియానికి విచ్చేసి దసరా వేడుకలను తిలకించాలని కోరారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సద్దుల బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు!

### పూల పరిమళాలతో పరవశించిన గంభీరావుపేట

### ఆటపాటలతో అంబరాన్నంటిన సంబరాలు..

### సంప్రదాయబద్ధంగా గౌరమ్మకు వీడ్కోలు

**గంభీరావుపేట, అక్టోబర్ 18, జనం సాక్షి:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఆదివారం ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజులపాటు పూలతో పూజలందుకున్న బతుకమ్మకు మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో మండల కేంద్రం పండుగ శోభను సంతరించుకుంది.

మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ జానపద గీతాలు ఆలపిస్తూ, కోలాటాలు ఆడుతూ ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులు, యువతులు ఉత్సాహంగా పాల్గొని పండుగ మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. పూల పరిమళాలు, మహిళల కోలాహలంతో పండుగ వాతావరణం నెలకొంది.

అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా బతుకమ్మ తెప్ప వద్దకు తీసుకెళ్లి గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ ఆచారాల ప్రకారం బతుకమ్మలను నిమజ్జనం చేసి అమ్మవారికి వీడ్కోలు పలికారు. తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని మహిళలు గౌరమ్మను ప్రార్థించారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ ఆడపడుచుల ఆత్మీయతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోంది. తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తూ గంభీరావుపేటలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించి పండుగకు ఆనందంగా వీడ్కోలు పలికారు.



# కరువుపై అధ్యయనమే ప్రజాయాత్ర లక్ష్యం

## - రైతులకు భరోసా కల్పిస్తాం - హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ




పెద్దపల్లి,అక్టోబర్ 18(జనంసాక్షి) : రైతులకు భరోసా కల్పిస్తూ కరువు పరిస్థితులపై అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను ప్రభుత్వానికి నివేదించడమే ప్రజాయాత్ర లక్ష్యమని సాదిక్ ఫౌండేషన్ చైర్మన్,హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ తెలిపారు. పెద్దపల్లి కమాన్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ వరకు రాష్ట్రవ్యాప్తంగా యాత్ర నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు నష్టపోయారని, రానున్న రోజుల్లో కరువు తీవ్రత పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. నీటి లభ్యతను బట్టి వరికి బదులు కంది,మొక్కజొన్న, వేరుశనగ, నువ్వులు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.గ్రామాల్లో కళాకారుల బృందాలతో ఆటపాటల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నామన్నారు.అసైన్డ్ భూములపై పేదలకు పూర్తి హక్కులు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినా, మూడేళ్లుగా నిర్ణయం తీసుకోకపోవడం విచారకరమన్నారు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలో అసైన్డ్ భూముల సమస్య కొనసాగుతోందని, సుద్దాల గ్రామంలో విద్యుత్తు లేక రైతులు డీజిల్ ఇంజిన్లతో సాగు చేస్తున్నారని తెలిపారు. ఎదులాపురంలో వరి పంటలు ఎండిపోవడాన్ని గుర్తించామన్నారు. ఎస్ఐఆర్‌తో ఓటు హక్కు కోల్పోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దేశవ్యాప్త కులగణనలో బీసీ పదం చేర్చడం, విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశం లో ఫౌండేషన్ సిబ్బంది, కళాకారులు గుగ్గిళ్ల ఎల్లన్న,కడారి శ్రీనివాస్,మేడ స్వామి,యాకుబ్,తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ జడ్జీలుగా ఎంపికైన యువతులను ఘనంగా సన్మానించిన

## - బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు,సామాజిక కార్యకర్త కోమటిపల్లి రాజేందర్



**పెద్దపల్లి,అక్టోబర్ 18(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనిఅమర్చంద్ ఫంక్షన్ హాల్ లో,పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన చిప్ప సౌమ్య,వేముల హారిక సివిల్ జడ్జీలుగా ఎంపిక కావడం పట్ల బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు, సామాజిక కార్యకర్త కోమటిపల్లి రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కోమటిపల్లి రాజేందర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతానికి చెందిన యువతులు కష్టపడి చదివి సివిల్ జడ్జీలుగా ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. వారి విజయం యువతకు, ముఖ్యంగా విద్యార్థినులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఈ యువతులు నిరూపించారని, భవిష్యత్తులో న్యాయవ్యవస్థలో ప్రజలకు న్యాయం అందిస్తూ మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.సౌమ్య,హారికలను ఆదర్శంగా తీసుకొని గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీపీ వేముల రామ్ మూర్తి,ఐల రమేష్,సాయిరి మహేందర్,స్వతంత్ర కుమార్,బూర్ల ధనుంజయ్,మహిళలు,పద్మశాలి సంఘం తదితరులు ఉన్నారు.



# బతుకమ్మలో భక్తి, సంప్రదాయాల అపురూప సంగమం!

## సృజనాత్మకతకు ఆధ్యాత్మికత జోడించి ప్రత్యేకంగా బతుకమ్మల రూపకల్పన చేసిన దంపతులు

**సదాశివనగర్ అక్టోబర్ 18 (జనంసాక్షి):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో సృజనాత్మకతకు ఆధ్యాత్మికతను జోడిస్తూ సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన అవుసుల విజయ చంద్రశేఖర్ దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సాధారణ బతుకమ్మలకు భిన్నంగా వెంకటేశ్వర స్వామి కొలువుదీరిన తులసి గది ఆకారంలో బతుకమ్మలను రూపొందించి తమ కళాత్మక ప్రతిభను చాటుకున్నారు.పూలను పేర్చి బతుకమ్మను అలంకరించడమే కాకుండా, భక్తిభావం ఉట్టిపడేలా తులసి గది ఆకృతిని తీర్చిదిద్ది అందులో వెంకటేశ్వర స్వామి రూపాన్ని ప్రతిష్ఠించడం ప్రత్యేకతగా నిలిచింది. సంప్రదాయ పూల పండుగకు ఆధ్యాత్మిక శోభను జోడిస్తూ రూపొందించిన ఈ బతుకమ్మలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.బతుకమ్మ అంటే పూల పండుగ మాత్రమే కాదు.. మన సంస్కృతికి ప్రతిబింబం, భక్తికి ప్రతిరూపం అనే భావనను తమ వినూత్న రూపకల్పనతో చాటిచెప్పారు. సంప్రదాయాన్ని కాపాడుకుంటూనే కొత్త ఆలోచనలకు చోటిస్తే పండుగలు మరింత ప్రత్యేకంగా మారుతాయని ఈ దంపతుల సృజనాత్మకత చాటిచెబుతోంది.

# వేములవాడలో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

## మహాగౌరీ దేవిగా శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారి దర్శనం



**వేములవాడ, అక్టోబర్ 18 (జనంసాక్షి):** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజైన ఆదివారం (ఆశ్వయుజ శుద్ధ అష్టమి) దుర్గాష్టమిని పురస్కరించుకుని ప్రధానాలయం లో శ్రీ రాజరాజేశ్వర స్వామి, అమ్మవార్ల పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు.భక్తుల సౌకర్యార్థం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని మండపంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అక్కడ శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారు ‘మహాగౌరీ’ అలంకారంలో భక్తులకు దర్శనమివ్వగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకుని తరించారు. శాస్త్రోక్తంగా ఉదయకాల పూజలు, చండీ హవనం:ఉదయం నుంచి ప్రధానాలయంలో విశేష పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం 8:30 గంటలకు శ్రీ చండీ అమ్మవారి సన్నిధిలో కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠాపన చేసి, శాస్త్రోక్తంగా చండీ సప్తశతీ హవనాన్ని జరిపారు.దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ భద్రతా విభాగం, ఎస్ పి ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా ఆలయ ప్రాంగణంలో ఆయుధపూజను ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాల పర్యవేక్షణలో భాగంగా ఆలయ డిప్యూటీ ఈవో ప్రతాప నవీన్ కుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వీరి వెంట పీఆర్వో పెరిక శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు, పాల్గొన్నారు.

# బతుకమ్మ,దసరా పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## - మహిళల భద్రతకు ప్రత్యేక పోలీస్ బందోబస్తు

## - డీసీపీ భూక్య రాంరెడ్డి



పెద్దపల్లి,అక్టోబర్ 18(జనంసాక్షి) : బతుకమ్మ,దసరా పండుగలను ప్రజలందరూ సంతోషంగా,ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి సూచించారు.పండుగ సందర్భంగా మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పెద్దపల్లి పట్టణంలోని డీసీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ముందస్తు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.బతుకమ్మ సంబరాల సమయంలో మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా, అమర్యాదగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మద్యం సేవించి రోడ్లపైకి వచ్చి ఇతరులకు ఇబ్బందులు కలిగించినా,శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.అదేవిధంగా బతుకమ్మ ఆడుకునే సమయంలో మహిళలు చైన్ స్నాచింగ్ వంటి ఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ బతుకమ్మ, దసరా పండుగలను ఆనందంగా,సురక్షితంగా జరుపుకోవాలని డీసీపీ భూక్య రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా బాల్క సుమన్ జన్మదిన వేడుకలు

## - రోగులకు పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నేతలు



**సుల్తానాబాద్,అక్టోబర్ 19(జనంసాక్షి)** భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మాజీ ప్రభుత్వ విప్ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలను మాజీ ఎంపీటీసీ సూర శ్యామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం పార్టీ నేతల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు మాట్లాడుతూ, ఉద్యమ నేత మాజీ ప్రభుత్వ విప్ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ రానున్న రోజుల్లో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకొని బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ రానున్న రోజుల్లో తిరిగి అధికారం చేపట్టి నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలకు,రాష్ట్రంలో తన సేవలను కొనసాగించాలని తిరిగి బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గర్రెపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, కన్వీనర్ బోయిని రాజ మల్లయ్య,సీనియర్ బి ఆర్ ఎస్ నేత,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్,తిప్పారపు దయాకర్,గుడిపాటి శ్రీనివాసరెడ్డి,గందె మల్లికార్జున్,అనుమాల బాపూరావు,యువ నేత కనవేణ సతీష్,వాహిద్, మహేష్, మోయిజ్,సమీర్,కార్తీక్, మనీ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్ష పదవికి పి.రాణి నియామకం



**ఆర్మూర్ అక్టోబర్ 18 (జనం సాక్షి):** రాష్ట్ర పీఆర్టీయూ సంఘంలో కీలక బాధ్యత నిర్వహించేందుకు పి. రాణి ఎన్నికయ్యారు. రాష్ట్ర పీఆర్టీయూ అసోసియేట్ అధ్యక్షురాలిగా పి.రాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.జడ్పీ హైస్కూల్ బ్రాహ్మణపల్లిలో ఉపాధ్యాయు రాలిగా విధులు నిర్వహిస్తున్న పి. రాణి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కా రానికి నిరంతరం కృషి చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. సంఘం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా పి.రాణి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సంఘం రాష్ట్ర, జిల్లా, మండల, నాయకులకు, సహచర ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. బ్రాహ్మణపల్లిలోని స్కూల్ హెచ్ఎం, కమల షికారి, ఉపాధ్యాయులు అశోక్, గంగాధర్, అరుంధతి, రాము, స్వరూప, గంగ ప్రసాద్, అరవింద్, గంగామణి, తదితరులు పి. రాణికి అభినందనలు తెలిపారు. ఆమె నాయకత్వంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మరింత కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## భిక్కనూరులో కనుల విందుగా సద్దుల బతుకమ్మ పండగ వేడుకలు

భిక్కనూరు అక్టోబర్ 18 (జనంసాక్షి): భిక్కనూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా కనుల విందుగా చూడ ముచ్చటగా జరిగిన వేడుకల్లో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ.తెలంగాణ ఆడపడుచులు అత్యంత సంబరంగా జరుపుకునే వేడుక బంధాలను, అనుబంధాలను గుర్తుచేస్తూ,ప్రకృతిని పూజించే మన సంస్కృతిని సాంప్రదాయాలను భావితరాలకు చాటిచెప్పే అతిపెద్ద పూలపండగ బతుకమ్మ పండగ.వివిధ రకాల పువ్వులు తంగేడు,గునుక,బంతి, చేమంతి,మందారం, కమలం,తామర, గన్నేరు గుమ్మడి,పట్టుకుచ్చులు పూలతో చక్కగా బతుకమ్మలను పేర్చి. బతుకమ్మ సంబరాల్లో మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొనడంతో పండగ వాతావరణంతో పల్లెల్లో పండగ శోభను సంకరించుకుంది. అత్యంత భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని తమ ఆటపాటలతో పూజిస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడుతూ సందడి చేశారు.సద్దుల బతుకమ్మ రోజు పెరుగన్నం,చింతపండు పులిహోర,నిమ్మకాయ పులిహోర,కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం,వివిధ రకాల వంటకాలు తయారుచేసి అందరూ కుటుంబసభ్యులతో కలిసి సద్దులను ఆరగించడం అందరు కలిసి జరుపుకునే అందమైన పండగ బతుకమ్మ పండగ సంబరాలు మహిళల్లో ఆనందోత్సాహాలతో సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవడం అందరినీ ఆకట్టుకుంది బతుకమ్మ పండుగతో పట్టణంలో ఎటు చూసినా సందడిగా కనుల విందుగా కనిపించాయి.

## బతుకమ్మ ఉత్సవాలకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను ఎందుకు ఆహ్వానించలేదు

- కొంకటి లింగమూర్తి



పెద్దపల్లి,అక్టోబర్ 18(జనంసాక్షి) : గోదావరిఖనిలో జరిగే బతుకమ్మ ఉత్సవాలకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ని ఆహ్వానించకపోవడం కార్డులో పేరు లేకపోవడం అనే విషయం చాలా దుర్మార్గమైన చర్య అని మాల మాదిగల ఉప కులాల పోరం రాష్ట్ర అధ్యక్షులు కొంకటి లింగమూర్తి ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుడనే కారణంతోనే వంశీకృష్ణ ని ఆహ్వానించకపోవడం చాలా బాధాకరం ఇప్పుడు ఒక విషయాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది గతంలో కలెక్టర్ ఆఫీసు ప్రారంభోత్సవం శిలాఫలకంలో అప్పటి తొలి మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ దళితుడనే కారణం చేతనే పేరు వేయించలేదు ఇప్పటికైనా దళిత సోదరులారా మనమందరము ఎస్సీలమని మర్చిపోకుండా ఒకరికొకరం సోదర భావంగా ఉంటూ మద్దతు తెలుసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.

## ఒక్కేసి పువ్వేసి చందమామ....

- అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

వేములవాడ, అక్టోబర్ 18 (జనంసాక్షి):ఒక్కేసి పువ్వేసి సందమామ, ఏడు జాములయే చందమామ అంటూ మహిళలు అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు అయ్యోరుపల్లి గ్రామం తో పాటు వేములవాడ అర్బన్, రూరల్ గ్రామాలలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలో దేవుళ్లను పువ్వులతో పూజిస్తారు కానీ సంస్కృతి సాంప్రదాయాల్లో పువ్వులనే పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ఆడపడుచులది. మహిళలు వేకువజామున తీరొక పువ్వులు గునుగు, చామంతి, తంగేడు, బంతి, పట్టుకుచ్చులు పువ్వులు తీసుకొచ్చి బతుకమ్మలను పేర్చి సాయంత్రం వేళ గ్రామాల్లోని ఆయా కూడళ్ల వద్ద బతుకమ్మలను పెట్టి ఆడపడుచులు పాటలతో ఆడి పాడారు. అనంతరం గ్రామంలోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## బతుకమ్మ పాటలతో పల్లెల్లో పండుగ జోష్

### డీజే హోరుతో హుషారెత్తిన ఆడపడుచులు



సిరికొండ, అక్టోబర్ 18, జనంసాక్షి: సిరికొండ మండలంలోని పలు గ్రామాలు బతుకమ్మ సంబరాలతో పండుగ శోభను సంతరించుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొనడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.తెల్లవారినప్పటి నుంచి పండుగ సందడి కనిపించగా, సాయంత్రానికి గ్రామాల్లో ఉత్సాహం మరింత పెరిగింది. మహిళలు, యువతులు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ బతుకమ్మల చుట్టూ కోలాటాలు, నృత్యాలతో సందడి చేశారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ పాటలతో పాటు డీజే పాటలు, డప్పుల చప్పుళ్లు మారుమోగడంతో యువత ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. గ్రామాల్లో మహిళలు బతుకమ్మలను తీసుకొని ఊరేగింపుగా వెళ్లడంతో ప్రధాన వీధులన్నీ సందడిగా మారాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొనడంతో పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళల సంప్రదాయ వస్త్రధారణ, పూల అలంకరణలు, బతుకమ్మ పాటలు వేడుకలకు మరింత కళను తీసుకొచ్చాయి. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలుస్తోంది. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం, సామూహికంగా పాటలు పాడుతూ వేడుకలు నిర్వహించడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కొనసాగిస్తూ మహిళలు పండుగను ఘనంగా జరుపుకోవడం విశేషం. బతుకమ్మ పాటల మాధుర్యం, పూల అందాలు, డీజే సందడితో సిరికొండ మండలంలోని పలు గ్రామాలు పండుగ కళతో కళకళలాడాయి.

## సరంపల్లిలో ఘనంగా దుర్గామాత పూజలు

### అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనంసాక్షి) గ్రామంలో హిందూ రక్షక్ సేన ఆధ్వర్యంలో దుర్గామాత పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం హిందూ రక్షక్ సేన సరంపల్లి కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దుర్గామాత కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సరంపల్లి గ్రామం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన హిందూ రక్షక్ సేన సభ్యులను అభినందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిళ్ల అంజన్న, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, డీసీసీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, డీసీసీ జనరల్ సెక్రటరీ సుధాకర్, కామారెడ్డి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు మెహర్ బాబా గౌడ్, సరంపల్లి 6వ వార్డు కౌన్సిలర్ నిట్టు గంగాధర్, మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్, బండారి శ్రీకాంత్, పండు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బతుకమ్మ సంబరాలు

జనంసాక్షి నిజామాబాద్ జిల్లా సిరికొండ 18 అక్టోబర్ సిరికొండ మండలంలోని గ్రామంలో పెద్ద వాల్గోట్. చిన్న వాల్గోట్. పోతునూర్. కొండూర్. న్యావనంది . చీమన్ పల్లి . తూంపల్లి. తదితర గ్రామాలలో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు పూజించారు. సంప్రదాయ పద్ధతిలో పండుగ సందర్భంగా మహిళలు పాటలు పాడుతూ చప్పట్లతో నృత్యాలు చేశారు. ప్రధాన వీధుల్లో ఊరెంగిపుగా వెళ్ళి ,చెరువులో నిమజ్జనం చేశారు.పాడి పంటలతో సుఖ సంతోషాలతో చల్లంగా చూడాలని బతుకమ్మ ను వేడుకున్నారు.కార్యక్రమంలో విడిసి సభ్యులు ప్రజా ప్రతినిధులు, మహిళలు తదితరులు ఉన్నారు.



## సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనంసాక్షి) కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని, బతుకమ్మ పాటలకు కాలుకదుపుతూ వేడుకల్లో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి పూజించే ఈ పండుగ మహిళల్లో ఐక్యత, సోదరభావం, ఆనందాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంతో ముడిపడిన గొప్ప సాంస్కృతిక వేడుక అని పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ సాందీపని డిగ్రీ కళాశాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనం సాక్షి) కామారెడ్డి పట్టణంలోని శ్రీ సాందీపని డిగ్రీ కళాశాలలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ ఆడిపాడి సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను కళాశాల నిర్వాహకులు వివరించారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని చాటేలా వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.కళాశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొనగా, విద్యార్థినుల ఆటపాటలు, బతుకమ్మల సందడితో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.



# అశోక విజయదశమిని ఘనంగా నిర్వహించాలి

## అంబేద్కర్, బహుజన సంఘాల పిలుపు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనంసాక్షి) సామ్రాట్ అశోక విజయదశమి వేడుకలను ఈ నెల 20న కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్, బహుజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొత్తొల్ల గంగారాం, రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు ఆకుల బాబు, బామ్‌సెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దుబాసి నరేందర్, అయ్యాల సంతోష్ తదితరులు మాట్లాడుతూ.. యుద్ధాలను త్యజించి శాంతి, ధమ్మ మార్గాన్ని ఎంచుకున్న సామ్రాట్ అశోకుడి చరిత్రను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కళింగ యుద్ధం అనంతరం జరిగిన మారణ హోమాన్ని చూసి అశోకుడిలో హృదయ పరివర్తన కలిగిందని, ఆ తర్వాత బౌద్ధ ధమ్మాన్ని స్వీకరించి ప్రజా సంక్షేమం, శాంతి, కరుణ, సమానత్వానికి ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. ఆయుధ విజయంకంటే ధమ్మ విజయమే శాశ్వతమైనదనే సందేశాన్ని అశోకుడు ప్రపంచానికి అందించారని పేర్కొన్నారు. అదేవిధంగా 1956 అక్టోబర్ 14న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాగ్‌పూర్‌లో లక్షలాది మంది అనుచరులతో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన చారిత్రక సందర్భాన్ని గుర్తుచేశారు. యుద్ధాన్ని కాకుండా బుద్ధుని మార్గాన్ని ఎంచుకుని శాంతి, కరుణ, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ మహాపురుషుల విగ్రహాల ఎదుట అశోక విజయదశమి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ బుద్ధుడు, సామ్రాట్ అశోకుడి చిత్రపటాలను ఏర్పాటు చేసి కొవ్వొత్తులు వెలిగిస్తూ విజయదశమిని నిర్వహించాలని అంబేద్కర్‌వాదులు, సామాజిక ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న, సంఘీ రాజలింగం, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బి. యాదయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రమేష్, రాజనర్సిమ్, ధర్మ, లగ్గేల రాజు, లింగాపూర్ రాజు, రాజన్న, నాంపల్లి, కంకణాల జగన్, నాలుక స్వామి, బత్తుల స్వామి, సంఘీ గంగాధర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌కు సన్మానం..

## సైనిక్ స్కూల్ విద్యార్థులకు అభినందనలు

జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన సైదు లక్ష్మణ్ మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం, ఆయన అన్నయ్య సైదు రాము?జ్యోతి దంపతుల కుమారులు సైదు వరుణ్ తేజ్, సైదు అయాన్ తెలంగాణ సైనిక్ స్కూల్ రుక్మాపూర్‌లో సీట్లు సాధించడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా పడకల్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సైదు లక్ష్మణ్ కుటుంబాన్ని ఘనంగా సన్మానించి, విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## నారాయణపల్లిలో హనుమాన్ మందిరం పనులు త్వరగా ప్రారంభించాలి

**○హైదరాబాద్‌లో ఎండోమెంట్స్ అధికారిని కలిసిన రూరల్ కాంగ్రెస్ నాయకులు..**

**○ఆలయ నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి**



సిరికొండ అక్టోబర్ 18 (జనంసాక్షి ): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సిరికొండ మండల పరిధిలోని న్యావనంది గ్రామ పంచాయతీకి చెందిన నారాయణపల్లిలో హనుమాన్ మందిరం నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని రూరల్ కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఎండోమెంట్స్ అధికారిని రూరల్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మాజి నరేష్, ప్రభాకర్, గణేష్ కలిసి వినతిపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.నారాయణపల్లి గ్రామంలో హనుమాన్ మందిరానికి సంబంధించిన పనులు త్వరితగతిన చేపట్టాలని వారు అధికారిని కోరారు.ఆలయ నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆలయ పనులను త్వరగా ప్రారంభించేందుకు చొరవ చూపాలని కోరారు.హనుమాన్ మందిరం నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.ఈ విషయంపై అధికారులు సానుకూలంగా స్పందించి పనుల ప్రారంభానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.నారాయణపల్లి గ్రామంలో హనుమాన్ మందిరం నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమయ్యేలా సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల మద్దతు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 జనం సాక్షి: నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల గుప్తా డిమాండ్ చేశారు. ప్రజారోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, గౌరవప్రదమైన వేతనాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి ఆయన మద్దతు ప్రకటించారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు స్టేట్ హెల్త్ సొసైటీ (ఎస్‌హెచ్‌ఎస్) ద్వారా స్పర్శ్ విధానంలో వేతనాలు చెల్లించాలని, 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న ఐదు శాతం ఇంక్రిమెంట్‌తో పాటు ఎనిమిది శాతం వార్షిక వేతన పెంపును అమలు చేయాలని కోరారు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల మాదిరిగా సెలవుల సదుపాయాలు కల్పించాలని, ఉద్యోగులకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యాలు అందించాలని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఈహెచ్‌ఎస్, ఈఎస్‌ఐ వైద్య సదుపాయాలు కల్పించాలని, గర్భిణీ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు సహా అర్హులైన సిబ్బందికి తగిన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న



పీఆర్సీ, ఏరియర్స్ బకాయిలను చెల్లించడంతో పాటు జీవో నంబర్ 60, 1195 ప్రకారం అర్హులైన ఉద్యోగులకు వేతన సవరణ ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సేవలు ఎంతో కీలకమని, వారి సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గణేష్ బిగాల పేర్కొన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ సుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట జ్యువెలరీ ప్రారంభోత్సవం

### పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

### మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

### సినీనటి నిధి అగర్వాల్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 జనం సాక్షి: నిజామాబాద్ నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన విశిష్ట జ్యువెలరీ షోరూం ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల గణేష్ గుప్తా, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, సినీనటి నిధి అగర్వాల్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యువెలరీ ప్రారంభించిన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.నిజామాబాద్ నగరం వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చెందుతూ, నూతన వ్యాపార సంస్థలకు కేంద్రంగా ఎదగడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ల లక్ష్మీనారాయణ, మాజీ మేయర్ నీతు కిరణ్ బిఆర్ఎస్ నగర అధ్యక్షుల శిర్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం పంపిణీ

**రూ. 5 లక్షల చెక్కును అందజేసిన ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్**

**ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ**

నిజామాబాద్ జిల్లా భీంగల్ అక్టోబర్ 18 : భీంగల్ మండల కేంద్రంలో ఇటీవల సుధాకర్ (60) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి బలవన్మరణం చెందగా, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. భీంగల్ తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మృతుని సతీమణి సరోజ, కుమారుడు శ్రీనివాస్ లకు ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా రూ. 5లక్షల చెక్కును అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్



బిన్ హందాన్, భీంగల్ మున్సిపల్ చైర్మన్ నాగమణి, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ మాజీ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, తహసీల్దార్ కిరణ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల సంబరం.. గంభీరావుపేటలో పూల జాతర!

**పూల పరిమళాలతో పరవశించిన గంభీరావుపేట**

**ఆటపాటల హోరు.. బతుకమ్మ జోరు**



**గంభీరావుపేట అక్టోబర్ 18 జనంసాక్షి;** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబరాలు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఆదివారం అంబరాన్నంటాయి. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు, యువతులు సందడి చేశారు. పూల పరిమళాలతో గంభీరావుపేట పురవీధులు పండుగ శోభను సంతరించుకున్నాయి. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు. గౌరమ్మను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు. కోలాటాలు, జానపద గీతాలు, యువతుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. యువతులు, చిన్నారులు ఉత్సాహంగా సెల్ఫీలు తీసుకుంటూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.బతుకమ్మ వేడుకలతో పట్టణ వీధులు కళకళలాడగా, పలు ప్రాంతాల్లో విద్యుత్ దీపాల వెలుగులు పండుగ వాతావరణాన్ని మరింత అందంగా మార్చాయి. బతుకమ్మ తెప్ప వద్ద గౌరమ్మను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు సంప్రదాయబద్ధంగా సంబరాలు జరుపుకున్నారు.ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ, ఆడపడుచుల ఆత్మీయతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోంది. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కొనసాగిస్తూ మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొనడంతో గంభీరావుపేటలో సద్దుల బతుకమ్మ వేడుకలు పండుగ సందడిని నింపాయి.

# గేటుకు తాళం.. లోపల పేకాట

**పోలీసుల వలలో తొమ్మిది మంది..**

**రూ.1.50 లక్షల నగదు స్వాధీనం**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 జనం సాక్షి : నిజామాబాద్ నగరంలో పేకాట స్థావరంపై నాలుగో టౌన్ పోలీసులు మెరుపు దాడి చేశారు. పోలీసుల రాకను పసిగట్టిన జూదరులు బయట నుంచి గేటుకు తాళం వేసుకుని లోపలే ఉండిపోయినా, చివరకు పోలీసుల వ్యూహం ముందు వారి ఆట సాగలేదు. ఈ దాడిలో తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన పోలీసులు, వారి వద్ద నుంచి రూ.1.50 లక్షల నగదుతో పాటు తొమ్మిది మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.నిజామాబాద్ నగరంలోని నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌కు ఎదురుగా ఉన్న భవనంలో పేకాట నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి, స్థావరంపై నిఘా పెట్టినట్లు తెలిసింది.పోలీసులు వస్తున్నారన్న అనుమానంతో జూదరులు గేటుకు బయట నుంచి తాళం వేసుకుని లోపలే ఉండిపోయినట్లు సమాచారం. దీంతో బయటకు వెళ్లే మార్గం మూసుకుపోయినప్పటికీ, పోలీసులు తమ ప్రయత్నాలను కొనసాగించారు. పోలీసుల రాకతో లోపల ఉన్నవారు ఆందోళనకు గురైనట్లు తెలిసింది.ముందస్తు సమాచారంతో నాలుగో టౌన్ ఎస్‌హెచ్‌వో సతీశ్ తన సిబ్బందితో కలిసి శనివారం అర్ధరాత్రి సమయంలో పేకాట స్థావరంపై దాడి చేసినట్లు సమాచారం. లోపల ఉన్నవారు గేటు తెరవకపోవడంతో పోలీసులు అక్కడే వేచి ఉన్నారు. అనంతరం వ్యూహాత్మకంగా లోపలికి ప్రవేశించి తనిఖీలు చేపట్టారు.పోలీసుల తనిఖీల్లో తొమ్మిది మంది పట్టుబడగా, వారిని అరెస్టు చేసినట్లు తెలిసింది. వారి వద్ద నుంచి రూ.1.50 లక్షల నగదు, తొమ్మిది మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించినట్లు సమాచారం. నగరంలో పేకాట, జూద కార్యకలాపాలపై పోలీసులు నిఘా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.




**సాఫ్ట్‌బాల్‌లో నిజామాబాద్‌కు ఛాంపియన్‌షిప్..**

**సత్యశోధక్ విద్యార్థులకు స్వర్ణ పతకాలు..**

**సిరికొండ, అక్టోబర్ 18 జనంసాక్షి:** రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో నిజామాబాద్ జిల్లా జట్టు సత్తా చాటింది. హనుమకొండలో ఈ నెల 16, 17 తేదీల్లో నిర్వహించిన 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-13 మినీ సబ్-జూనియర్ అంతర్‌జిల్లా సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2026?27 బాలుర విభాగంలో నిజామాబాద్ జిల్లా జట్టు ఛాంపియన్‌గా నిలిచి బంగారు పతకాలను కైవసం చేసుకుంది. ఈ విజయంలో సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు కీలక పాత్ర పోషించి పాఠశాలకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.హనుమకొండ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్.బి. కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ఈ పోటీల్లో నిజామాబాద్ జిల్లా జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌షిప్‌ను సాధించింది. సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఆర్. నరేంద్ర, జి. శరత్ చంద్ర, కె. సాయి సృజన్, టి. రిత్విక్, బి. శ్రీరామ్ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలోనూ తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా జట్టు విజయంలో భాగస్వాములై బంగారు పతకాలు సాధించారు. ఐదుగురు విద్యార్థులు ఒకేసారి రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి జిల్లా జట్టు విజయంలో కీలకంగా నిలవడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయం పాఠశాల క్రీడా ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సాఫ్ట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి శోభన్‌బాబు, తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాసర్ల నవీన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. గంగమోహన్ తదితరులు విజేత విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

**విద్యార్థుల విజయంపై ప్రిన్సిపాల్ హర్షం**

సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలు సాధించడం, నిజామాబాద్ జిల్లా జట్టు ఛాంపియన్‌గా నిలవడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల అద్భుత విజయాన్ని అభినందిస్తూ, వారి ప్రతిభను వెలికితీసి విజయం వైపు నడిపించిన కోచ్‌లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యార్థులు ఇదే పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ జాతీయస్థాయిలోనూ రాణించి నిజామాబాద్ జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలకు కూడా పాఠశాల సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు.

# అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు..



**సదాశివనగర్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సదాశివనగర్ మండలంతో పాటు వివిధ గ్రామాల్లో ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగింది. రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు, యువతులు పల్లెపల్లెల్లో సందడి చేశారు. సంప్రదాయ వస్త్రధారణలో ముస్తాబై, బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ పండుగ శోభను రెట్టింపు చేశారు.తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలు పల్లె వాతావరణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, ఆలయాల పరిసరాలు మహిళల ఆటపాటలతో కళకళలాడాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతను, ఐక్యతను చాటిచెప్పారు. ప్రకృతిని పూజిస్తూ, పూలను ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ప్రత్యేకతకు ప్రతీకగా నిలిచింది. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను నేటి తరం కూడా కొనసాగిస్తూ పండుగలో భాగస్వాములు కావడం విశేషం. పల్లెపల్లెల్లో వినిపించిన బతుకమ్మ పాటలు, మహిళల సందడి పండుగకు మరింత కళను తీసుకొచ్చాయి. పండుగ ముగింపు సందర్భంగా మహిళలు బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి, సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేస్తూ అమ్మవారికి పూజలు నిర్వహించారు. కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించారు. బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాకుండా మహిళల ఐక్యతకు, ప్రకృతి ప్రేమకు, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ వేడుకలు మరోసారి చాటిచెప్పాయి.

# సుందరగిరిలో ఘనంగా బతుకమ్మ తల్లి విగ్రహావిష్కరణ

- **హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవం.. ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది**
- **తిరుపతిరెడ్డి,సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి..**

**చిగురుమామిడి అక్టోబర్ 18(జనం సాక్షి):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేళ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం ఒక అద్భుతమైన ఘట్టానికి వేదికైంది.గ్రామ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయి. సుందరగిరి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో దాతల ఉదార సహాయ సహకారాలతో ఊర చెరువు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డిలు హాజరై వైభవంగా ఆవిష్కరించారు. మహిళలు బతుకమ్మ ఆడే చెరువు వద్ద వెలుగులతో నింపేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను కూడా ఇదే శుభసందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మన గ్రామ సంస్కృతిని కాపాడుకుంటూ, అందరి సహకారంతో ఈ విశేష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని రకాలుగా సహకరించి,పెద్ద ఎత్తున తరలివచ్చి,విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో పాలకవర్గము ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేయడంతో మహిళలు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,గ్రామ వార్డు సభ్యులుగిరబోయిన





రవీందర్,శ్రీమూర్తి శ్రీనివాస్ ,పెసరు ప్రమీల శ్రీనివాస్,పెసరు రాధాకృష్ణ, మంతెన ప్రియాంక మహేందర్,కావాటి మంజుల అనిల్,విరాళాలు అందించిన దాతలు,వివిధ సంఘాల నాయకులు,ముఖ్యంగా మహిళలు,గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తల్లి జ్ఞాపకార్థం.. భక్తుల దాహార్తి తీర్చేందుకు ఏడేళ్లుగా సేవ

○మానవత్వానికి మించిన సేవ మరొకటి లేదు

○నిమ్మటూరి సాయికృష్ణ సేవలను అభినందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని



**హుజురాబాద్, అక్టోబర్ 18 (జనంసాక్షి):**
కన్నతల్లి జ్ఞాపకార్థం హుజురాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మటూరి సాయికృష్ణ గత ఏడేళ్లుగా బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళలు, భక్తులకు ఉచితంగా తాగునీరు అందిస్తున్నారు. తల్లి రాజేశ్వరి స్మృతిని సేవా కార్యక్రమంగా కొనసాగిస్తూ ఆయన మానవత్వాన్ని చాటుకుంటున్నారు.
హుజురాబాద్ పట్టణంలోని మారుతీనగర్ బతుకమ్మ ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు హాజరవుతారు. ఈ సందర్భంగా తాగునీటి కోసం వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన సాయికృష్ణ, తన తల్లి జ్ఞాపకార్థం ఉచిత నీటి సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ సేవను నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు, మున్సిపల్ కమిషనర్ జి. కిషన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. తల్లి జ్ఞాపకార్థం భక్తులకు తాగునీరు అందించడం గొప్ప మానవతా దృక్పథానికి నిదర్శనమన్నారు. గత ఏడేళ్లుగా సేవ కొనసాగించడం అభినందనీయమని, పండుగ వేళ భక్తుల అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు రావడం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సాయికృష్ణ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళలు, భక్తులు తాగునీటి కోసం ఇబ్బందులు పడటం గమనించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తల్లి రాజేశ్వరి జ్ఞాపకార్థం చేపట్టిన ఈ సేవను కొనసాగించడం తనకు ఎంతో సంతృప్తినిస్తోందన్నారు. భక్తుల దాహార్తిని తీర్చడం ద్వారా తల్లి జ్ఞాపకాలను పదిలంగా నిలుపుకోవడమే తన ఉద్దేశమని చెప్పారు. తల్లి జ్ఞాపకాలను చిత్రపటాలకే పరిమితం చేయకుండా, ఆమె పేరుతో సమాజానికి ఉపయోగపడే సేవ చేయడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సొల్లు సునీతడ బాబు, గోస్కుల రాజ్ కుమార్, మాజీ వైస్ చైర్పర్సన్ కొలిపాక నిర్మలడ శ్రీనివాస్, రజక సంఘం అధ్యక్షుడు కొండపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు తులసి లక్ష్మణామూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, పంజాల నాగరాజు, గోపు సాయి, కొలిపాక వెంకటరాజం, శేఖర్, సాయితో పాటు తదితరులు పాల్గొన్నారు.




## పదవి విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగులను సన్మానించిన స్థానిక ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

**ఎడపల్లి, అక్టోబర్ 18 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన ఇటీవల పదవీ విరమణ చెందిన ఆర్టీసీ ఉద్యోగులను ఆదివారం స్థానిక ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన రేణుక దాస్ మేదరి నారాయణలు ఇటీవల బోధన్ డిపోలో విధులు నిర్వహించి పదవి విరమణ చెందారు. వీరికి స్థానిక ఉద్యోగుల సంఘం ద్వారా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగారెడ్డి, ఎస్. గంగాధర్, కల శంకర్, జనార్దన్, కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలి

### - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**కమాన్ పూర్, అక్టోబర్ 18, జనంసాక్షి :**
కమాన్ పూర్ మండలంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారు ఆదివారం కమాన్ పూర్, గుండారం, పెరపల్లి గ్రామాల్లో పర్యటించి, దుర్గామాత అమ్మవార్లను దర్శించుకున్నారు. కమాన్ పూర్ మండలకేంద్రంలోని బాపూజీ నగర్ లో తోట వీరయ్య ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారిని, గుండారం గ్రామంలో భవాని యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారిని, రాజేందర్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారిని, పెరపల్లి గ్రామంలో శ్రీ భవాని యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారిని, మరియు కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారిని, కమాన్ పూర్ కిష్టంపల్లె హనుమాన్ టెంపుల్ లో ప్రతిష్టించిన అమ్మవారిని, కమాన్ పూర్ సుభాష్ నగర్ లో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారిని, మరియు కమాన్ పూర్ బస్టాండ్ వద్ద ఛత్రపతి శివాజీ యువసేన వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారిని, మరియు కమాన్ పూర్ బస్ స్టాండ్ లో రానవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలియజేశారు.



## గంగుల కమలాకర్ నివాసంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 18 ( జనం సాక్షి )**
సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులంతా కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆటపాటలతో సందడి చేశారు. చప్పట్లు కొడుతూ బతుకమ్మ ఆడారు. కుటుంబ సభ్యులంతా కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. గంగుల కమలాకర్ స్వయంగా ఈ వేడుకలను తిలకించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు ఆయన నివాసంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ఘనంగా ఉత్సాహంగా తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ వేడుకలు

**కమాన్ పూర్ అక్టోబర్ 18(జనం సాక్షి)**
కమాన్ పూర్ మండలం ఉంచికల్ పేట్ గ్రామంలో పదో వార్డులోని గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ పండుగ వేడుకలు ఉత్సాహంగా ప్రశాంత వాతావరణంలో ప్రారంభించారు. మహిళలు, తీరక పూలతో అంగరంగ వైభవంగా బతుకమ్మను పేర్చి అలంకరించారు. బతుకమ్మను ఎత్తుకొని గ్రామ సెంటర్ లో పెట్టి మహిళలు, యువత, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటపాటలతో ఉత్సాహంగా సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ పండుగ ఉత్సవాలు జరుపుకున్నారు.





## సహకార సంఘం చైర్మన్ లకు నియామక పత్రాలు అందించిన బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు

### దుర్గామాత మండపాల సంరక్షణ

**బోధన్, అక్టోబర్ 18 ( జనంసాక్షి ) :**
బోధన్ ఉమ్మడి మండలంలోని మూడు సహకార సంఘం చైర్మన్ లకు ఆదివారం బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి నియామక పత్రాలను అందించారు. ఈ మేరకు బోధన్ మండలంలోని కల్దుర్కి సహకార సంఘం చైర్మన్ గా బుయ్యాన్ ప్రకాష్ పటేల్ పెంటాకుర్దు సహకార సంఘం చైర్మన్ గా మాజీ సర్పంచ్, మద్దినేని శ్రీనివాస్ రావు, సాలూరు మండలం జాడి జమాల్పూర్ సహకార సంఘం చైర్మన్ గా సుందర్ రాజులను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వు కాపీలను వారికి బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అందించారు. అనంతరం బోధన్ ఏక చక్ర శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడే ప్రతిష్టించిన దుర్గామాతకు సైతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకుదాము, కౌన్సిలర్లు, ఏక చక్ర శివాలయ కమిటీ చైర్మన్ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## జైతాపూర్ లో బతుకమ్మ సంబరాలు

**ఎడపల్లి, అక్టోబర్ 18 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగుల రాజు గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ ఘాట్ వరకు రోడ్డును చదువు చేయడంతో పాటు లైట్ సౌకర్యం సైతం కనిపించారు. ఈ మేరకు గ్రామంలోని మహిళలు బతుకమ్మ సంబరాలలో భాగంగా వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగుల రాజు గౌడ్, ఉపసర్పంచ్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మల్యాల మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**మల్యాల అక్టోబర్ 18 (జనంసాక్షి)**
మల్యాల మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన సాంస్కృతిక తీరొక్క పూలతో పూజించే సద్దుల బతుకమ్మ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులపాటు తమ వీధుల్లో ఆడి పాడిన బతుకమ్మను 9వ రోజు చెరువుల్లో, జలాశయాల్లో నిమజ్జనం చేశారు.

## రేకుర్తి ముదిరాజ్ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**కరీంనగర్ కల్చరల్, అక్టోబర్ 18, (జనం సాక్షి)**
కరీంనగర్ నగరంలోని రేకుర్తి ముదిరాజ్ కాలనీలో సద్దుల బతుకమ్మ సంబరాలను మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పాత సంప్రదాయాలను పాటిస్తూ బతుకమ్మ ఆడడంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.



# అంగన్‌వాడీ భవనాలు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు

## డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య

**మంథని, అక్టోబర్ 18, (జనంసాక్షి) :** నాలుగు గ్రామాలకు అంగన్‌వాడీ భవనాలు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంథని నియోజకవర్గ పరిధిలోని పాలకుర్తి మండలంలో గ్రామీణ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. మండలంలోని నాలుగు గ్రామాలకు అంగన్‌వాడీ భవనాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించి, గ్రామాల అభ్యున్నతికి ప్రత్యేక చొరవ చూపిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాలకుర్తి మండలం లోని బామ్లా నాయక్ తండా, కన్నాల, జీడినగర్, రాణాపుర్ గ్రామాల్లో ఒక్కో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి రూ.12 లక్షల చొప్పున మొత్తం రూ.48 లక్షల నిధులు మంజూరు కావడం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని సూర సమ్మయ్య పేర్కొన్నారు. ఈ భవనాల నిర్మాణం పూర్తయితే చిన్నారులకు మెరుగైన వసతులతో కూడిన అంగన్‌వాడీ కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని, పిల్లల సంరక్షణతో పాటు వారి ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేక చొరవ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగు తోందని సూర సమ్మయ్య అన్నారు. .గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో కీలక మైన పాత్ర పోషిస్తాయని, ముఖ్యంగా చిన్నారులకు పౌష్టి కాహారం అందించడం, గర్భిణులు, బాలింతలకు అవసరమైన సేవలు అందించడం, చిన్నారుల ఎదుగుదలను పర్యవేక్షించడం వంటి కార్యక్రమా లకు మెరుగైన భవనాలు ఎంతగానో ఉపయోగ పడతాయని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో నాలుగు గ్రామాలకు అంగన్‌వాడీ భవనాలు మంజూరు కావడం ఆయా గ్రామాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. నాలుగు



గ్రామాల ప్రజల తరపున కృతజ్ఞతలు బామ్లా నాయక్ తండా, కన్నాల, జీడినగర్, రాణాపుర్ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఆయా గ్రామాల ప్రజల తరపున మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి సూర సమ్మయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ పాలకుర్తి మండలంలోని గ్రామాలకు మరిన్ని అభివృద్ధి పనులు మంజూరై, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.



# పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా బాలగోని కుమార్ గౌడ్

**మంథని, అక్టోబర్ 18, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామానికి చెందిన బాలగోని కుమార్ గౌడ్ నియమితులైనారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకంతో జిల్లా పదవి అప్పగించిన మంత్రి శ్రీధర్ బాబు కి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకి, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఠాకూర్ మక్కాన్ సింగ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తన నియమకానికి సహకరించిన పాలకుర్తి మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ గౌడ్ కి, డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను ఎంతో నిబద్ధతతో నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కుమార్ గౌడ్ సందర్భంగా స్పష్టం చేశారు.

# దుర్గామాతను దర్శించుకున్న సునీల్ రెడ్డి

**కమాన్ పూర్ , అక్టోబర్ 18, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం లోని చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ నాయకులు చందుపట్ల సునీల్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చత్రపతి యువసేన అధ్యక్షులు మల్యాల శేఖర్, సభ్యులు సునీల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మచ్చగిరి రాము, జంగపల్లి అజయ్, బర్ల సది, మల్లారపు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

**వేములవాడ రూరల్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** మండలంలోని ఫాజుల్ నగర్ గ్రామానికి చెందిన గడ్డం దేవయ్య (53) అనే వ్యక్తి మద్యం మత్తులో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు



దేవయ్య కూలీ పని చేస్తూ వచ్చే సం పాదనంతా మద్యానికే ఖర్చు చేస్తుండేవాడు. కుటుంబ సభ్యులు పలుమార్లు మందలించినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ క్రమంలోనే శనివారం రాత్రి అతిగా మద్యం సేవించిన దేవయ్య, ఇంట్లో నుంచి బయటకు వెళ్లి వట్టెంల శివారు లోని టేకు చెట్టుకు లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పది మందికి ప్రాణదానం

- పలువురికి చూపుదానం..
- నేత్ర, అవయవ, శరీర, చర్మదానంపై ఎన్టీపీసీ రేవా , హిందూ వాహిని అవగాహన సదస్సు..
- దాతలకు అభినందన పత్రాలు, డోనర్ కార్డుల అందజేత..

అంతర్గాం, జనంసాక్షి ; మనిషి మరణించినా.. మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చు. నేత్రదానంతో చూపునివ్వొచ్చు.. అవయవదానంతో ప్రాణాలు నిలపవచ్చు.. శరీరదానంతో వైద్య విద్యార్థుల



పరిశోధనలకు తోడ్పడవచ్చు. ఈ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎన్టీపీసీలోని అన్నపూర్ణ కాలనీలో పలువురు ముందుకొచ్చారు. నేత్ర, అవయవ, శరీర, చర్మదానాలపై అవగాహన కల్పించడంతోపాటు దానాలకు అంగీకారం తెలిపి ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలోని హిందూ వాహిని దుర్గామాత మండపం ప్రాంగణంలో శనివారం రాత్రి ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం (రేవా), హిందూ వాహిని ఎన్టీపీసీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సదాశయ ఫౌండేషన్ సహకారంతో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగి తిరుమల సురేందర్ గౌడ్ సమన్వయంతో జరిగిన కార్యక్రమానికి మంచి స్పందన లభించింది.

**చూపునిచ్చేందుకు ముందడుగు..**

తిరుమల సురేందర్ గౌడ్‌తోపాటు వరుణ్ తేజ, బొమ్మగాని ప్రశాంత్, బండ సన్నిహిత్, పవన్‌కుమార్, బోర్లకుంట అనిల్‌కుమార్, ఆరేపల్లి వెంకటసాయి చరణ్, సాయి సత్తు, సంజీవ్, రావుల సాయి, విజయ్, రాజయ్య, ప్రసన్నకుమార్ నేత్రదానానికి అంగీకారం తెలిపారు. ఠాకూర్ సాయి సింగ్ అవయవదానానికి, తంగల్లపెల్లి మధునయ్య శరీరదానానికి ముందుకొచ్చారు.× వీరి నిర్ణయాన్ని అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు డోనర్ కార్డులు, అభినందన పత్రాలను అందజేశారు.

**దానాలపై అవగాహన అవసరం..**

నేత్ర, అవయవ, శరీర, చర్మదానాల ప్రాముఖ్యతను వివరిస్తూ.. వీటిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి మరింత మందిని దానాలకు ప్రోత్సహించాల్సిన అవసరాన్ని కార్యక్రమంలో వివరించారు. దానాలకు ముందుకొచ్చే వారి నిర్ణయం మరెందరికో స్ఫూర్తినిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రేవా అధ్యక్షుడు ఆకుల రాంకిషన్, ఇన్‌ఛార్జి ప్రధాన కార్యదర్శి చెప్యాల శ్రీపతిరావు, సదాశయ ఫౌండేషన్ ఎనిమిదో ఇంక్లైన్ కాలనీ అధ్యక్షుడు అనంతరాములు, జిల్లా ప్రతినిధి ఆరేపల్లి రాజమౌళి, శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావికంటి వరప్రసాద్, హిందూ వాహిని ప్రతినిధి రాజు, రేవా ప్రతినిధి ఏడెల్లి వెంకటేశ్వర్లు, దుర్గా భవాని స్వాములు, భవాని మాతలు, హిందూ వాహిని సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# "ఖిల్లా" పర్యటనకు వచ్చిన వారందరికీ మెడల్స్ పంపిణీ చేసిన సర్పంచ్ ప్రతిమ

**రామగిరి జనం సాక్షి అక్టోబర్ 18:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రామగిరి ఖిల్లా లో ఆదివారం "మన జిల్లా మన




రామగిరి ఖిల్లా" అనే కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో నిర్వహికులు మాజీ సైనికుడు, ఎక్సైజ్ ఉద్యోగి సెంటినరీ కాలనీ వాసి లెక్కల.మహిపాల్ రెడ్డి ఈ కార్యక్రమం నిర్వహించారు. బేగంపేట నుండి ఖిల్లా పైకి ఎక్కిన వారందరూ వాకింగ్, టెక్కింగ్ చేసి రత్నాపూర్ ప్రాంతంలోని కెవికె వద్ద ఖిల్లా దిగారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారందరికి మెడల్స్ అందించి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. రామగిరి ఖిల్లా ప్రాంత ప్రాధాన్యతను వెలుగులోకి తీసుకొని రావడానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సహకారంతో మాజీ సైనికుడు లెంకల.మహేందర్ రెడ్డి ముందుకు వచ్చి బాధ్యతాయుతంగా ఈ కార్యక్రమము విజయవంతం చేయడం మంచి పరిణామమని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. ఈ ప్రాంతంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు, రోప్ వే నిర్మాణం, హరిత హోటల్ నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. రాబోయే కాలంలో ఇది ఒక పర్యాటక కేంద్రంగా ఏర్పడుతుందని ఆమె అన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా ముగిసిన హెచ్‌సీఏ మహిళల క్రికెట్ శిక్షణ శిబిరం

## బతుకమ్మ సంబరాలు..
## ప్రముఖులకు, కోచ్‌లకు ఘన సన్మానం

**కరీంనగర్ కల్చరల్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో, కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ (కేడీసీఏ) సహకారంతో అలుగునూరులోని వీజేఆర్ క్రికెట్ గ్రౌండ్ అండ్ అకాడమిలో అక్టోబర్ 10 నుంచి 18 వరకు నిర్వహించిన తొమ్మిది రోజుల మహిళల ప్రత్యేక రెసిడెన్షియల్ క్రికెట్ శిక్షణ శిబిరం ఆదివారం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో బతుకమ్మ సంబరాలు, భోగి మంటలు, సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన సుమారు 50 మంది మహిళా క్రికెటర్లు ఈ శిబిరంలో పాల్గొన్నారు. అనుభవజ్ఞులైన కోచ్‌లు, ట్రైనర్ల ఆధ్వర్యంలో క్రీడాకారిణులకు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ నైపుణ్యాలతో పాటు శారీరక దారుఢ్యం, ఆటలోని మెళకువలపై ప్రత్యేక శిక్షణ అందించారు. మహిళా క్రికెట్ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న హెచ్‌సీఏ మహిళల క్రికెట్ ఆపరేషన్స్ హెడ్ సునీత ఆనంద్, హెచ్‌సీఏ సభ్యులు అన్నా మేరీ, రేవతిలను కేడీసీఏ తరఫున ఘనం గా సన్మానించారు. అలాగే హెచ్‌సీఏ సీఈఓ ఇంతియాజ్ అహ్మద్, టీజీ20 గవర్నింగ్ కౌన్సి ల్ సభ్యుడు సంజీవ్ రెడ్డి, టీజీ20 క్రికెట్ ఆపరేషన్స్ హెడ్ భరణి, హెచ్‌సీఏ సింగిల్ మెంబర్ కమిటీ ఛైర్మన్ జస్టిస్ పి. నవీన్ రావు తరఫున ప్రాతినిధ్యం వహించిన నిశాంత్ రావులను సత్కరించారు. క్రికెట్ అభివృద్ధికి, శిక్షణ శిబిరాల నిర్వహణకు వారు అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా కొనియాడారు. తొమ్మిది రోజుల పాటు క్రీడాకారిణులకు శిక్షణ అందించిన కోచ్‌లు, ట్రైనర్లను కూడా కేడీసీఏ ప్రత్యేకంగా సన్మానించింది. క్రీడాకారిణుల నైపుణ్యాల పెంపు, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణతో కూడిన శిక్షణలో వారు చేసిన కృషిని అభినందించారు. కేడీసీఏ అధ్యక్షుడు అగం రావు, ఉపాధ్యక్షుడు మహేందర్ గౌడ్, కార్యదర్శి మనోహర్ రావు, కార్యవర్గ సభ్యులు అజిత్ రావు, విద్యాసాగర్,






హరికృష్ణ, కేడీసీఏ కోచ్ డి. శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శిబిరం ముగింపు సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గా నిలిచే బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. మహిళా క్రికెటర్లు, కోచ్‌లు, నిర్వాహకులు కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం భోగి మంటలు, విందు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలు క్రీడాకారిణుల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేశాయి. జిల్లా స్థాయిలో ప్రతిభావంతులైన మహిళా క్రికెటర్లను గుర్తించి, వారికి నాణ్యమైన శిక్షణ అందించి ఉన్నత స్థాయి పోటీల్లో అవకాశాలు కల్పించేందుకు హెచ్‌సీఏ, కేడీసీఏ చేస్తున్న కృషిలో ఈ శిబిరం మరో ముందడుగుగా నిలిచింది. అలుగునూరులోని వీజేఆర్ క్రికెట్ గ్రౌండ్ అండ్ అకాడమీ ఈ శిబిరానికి వేదికగా నిలిచి ఉత్తర తెలంగాణలో క్రికెట్ అభివృద్ధికి తన వంతు సహకారం అందించింది. మహిళా క్రికెటర్ల ప్రతిభను వెలికితీసి, వారికి మెరుగైన శిక్షణ, అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులోనూ కృషి కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ఆరుతడి పంటలపై అవగాహన కల్పించిన శాస్త్రవేత్త కిషన్ రెడ్డి

**ఎడపల్లి, అక్టోబర్ 18 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం తానాకాలాన్ గ్రామంలో ఆదివారం ఆరుతడి పంటలపై శాస్త్రవేత్త కిషన్ రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో ఎట్టి పరిస్థితుల్లో వరి పంటను వేయవద్దని కేవలం ఆరుతడి పంటలు వేసి గిట్టుబాటు ధర పొందాలని ఆయన కోరారు. వరి వేయడం వల్ల బోరు బావుల భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట ఎండిపోయే ప్రమాదం ఉందని అందువల్ల రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించడంతోపాటు ఒక్కసారి పంట మార్పిడి చేయాలని శాస్త్రవేత్త కిషన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సూర కిరణ్, పాల్డ రాజారెడ్డి, మెరుగు లక్ష్మారెడ్డి, లింగ రెడ్డి, గణపతి రెడ్డి, కమలాకర్, మదన్మోహన్, జల్లి నాగభూషణం, ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా బతుకమ్మ సంబురాలు

**ముస్తాబాద్ అక్టోబర్ 18( జనం సాక్షి )** ముస్తాబాద్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ వివిధ గ్రామాల సర్పంచులు పేర్కొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించగా, తదితరులు పాల్గొన్నారు.





## అమ్మవారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రుద్రంగి అక్టోబర్ 18 (జనంసాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ దుర్గాదేవి అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆయా మండపాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని విప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండపంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆది శ్రీనివాస్ అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామాలు అభివృద్ధి చెందాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

## ఇల్లంతకుంటలో మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**ఇల్లంతకుంట, అక్టోబర్ 18 (జనంసాక్షి):** ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల్లో, మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం మహిళలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి, “బతుకమ్మ పోయిరావమ్మా” అంటూ సంప్రదాయబద్ధంగా సాగనంపారు. ఈ కార్యక్రమంలో ,గ్రామ సర్పంచ్ మామిడి రాజు, ఉపసర్పంచ్ మూగు రాజుశర్మ, వార్డు సభ్యులు రేగుల కార్తీక్, శ్రీకాంత్, శ్రీనివాస్‌తో, కొట్టె ప్రమీల వెంకన్న, రఘు, వంశీ, పాటు గ్రామ ప్రముఖులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికలో ఎంపీ వంశీకృష్ణ ఫోటో ముద్రించకపోవడం దురదృష్టకరం

- ప్రోటోకాల్ విస్మరించిన అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయిస్తాం..
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి..




**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సింగరేణి, ఎన్ టి పి సి సౌజన్యంతో దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దసరా ఉత్సవాలు స్థానిక సింగరేణి జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్నారన్నారు. అయితే ప్రోటోకాల్ ప్రకారం ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను ఆహ్వాన పత్రికలో ఫోటోను విస్మరించారని కుమారస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పొరపాటు ఎవరి వల్ల జరిగింది ..ఎట్లా జరిగిందన్న విషయాన్ని పక్కన పెడితే.. ఈ వివక్ష పట్ల అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయిస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి అన్నారు. ప్రతిసారి అధికారుల తప్పిదాలతో ఎంపీ గడ్డం వంశీకృష్ణను అవమానిస్తున్నారని కుమారస్వామి ఆక్రోషం వెళ్లగక్కారు. గతంలో ఇలాంటి పొరపాట్లు ఎప్పుడు జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఎంపీ దళితుడు అయినందుకే ఇలాంటి వివక్షను ప్రదర్శిస్తున్నారా అని ప్రశ్నించారు. సరస్వతీ పుష్కరాల సమయం నుండి ఎంపీ విషయంలో అధికారులు ప్రోటోకాల్ ను పాటించడం లేదని అన్నారు. ప్రస్తుతం గోదావరిఖనిలో నిర్వహించబోతున్న దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికలో ఎంపీ ఫోటోను ముద్రించకపోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. ఎవరి ఒత్తిళ్లకు లోబడి అధికారులు ఈ తప్పిదానికి పాల్పడ్డారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై లోక్ సభ స్పీకర్ కు ప్రివిలేజ్ పిటిషన్ ఇవ్వడంతో పాటు రామగుండం కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్, ఆర్జీ.1 జిఎం, ఎన్ టి పి సి ఈడి, ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యంపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. అధికారుల కక్షపూరిత విధానాలకు నిరసనగా తామంతా దసరా ఉత్సవాలను బహిష్కరిస్తున్నట్లు కుమారస్వామి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పి. మల్లికార్జున్, కామ విజయ్, నరేందర్, రఫీక్, శ్యాంసుందరాచారి, అల్తాఫ్, సర్దార్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# గన్నేరువరం మండల ప్రజలకు తీపికబురు

- గుండ్లపల్లి-పొత్తూరు డబుల్ రోడ్డుకు రూ.11 కోట్లు మంజూరు
- దసరా తర్వాత పనులు ప్రారంభం
- ఫలించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కృషి




**గన్నేరువరం, అక్టోబర్ 18 (జనంసాక్షి):** బతుకమ్మ, దసరా పండుగల వేళ గన్నేరువరం మండల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గుండ్లపల్లి - పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణానికి మోక్షం లభించింది. అసంపూర్తిగా నిలిచిపోయిన రహదారి పనుల కోసం ప్రభుత్వం రూ.11 కోట్లు మంజూరు చేసింది. గత ప్రభుత్వ హయాంలో బిల్లులు పెండింగ్ పడటంతో కాంట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై వివిధ పార్టీలు, యువజన సంఘాలు, అఖిలపక్ష నాయకులు ఆందోళనలు, నిరాహార దీక్షలు చేపట్టారు. ఆందోళనల సందర్భంగా పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట కూడా జరిగింది. ఈ సమస్యను మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శాసనసభలో లేవనెత్తారు. ప్రజల ఇబ్బందులను సభ దృష్టికి తీసుకెళ్లి, పెండింగ్ బిల్లులతో పాటు మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆమరణ దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సప్లిమెంటరీ నోట్ విడుదల చేసి, రూ.11 కోట్లు మంజూరు చేశారు. దీంతో దసరా తర్వాత పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్టర్ సుముఖత వ్యక్తం చేశారు. రహదారి పూర్తయితే ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వాహనదారుల ఇబ్బందులు తొలగనున్నాయి. ఎమ్మెల్యే కృషి ఫలించడంతో గన్నేరువరం మండల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.



## నవదుర్గ సేవాసమితి పోచమ్మ వాడ ఆధ్వర్యంలో మహా అన్నవితరణ

**అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి**

**రాయికల్,అక్టోబర్ 18 జనంసాక్షి:** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నవితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నవదుర్గ సేవ సమితి తరపున జీవన్ రెడ్డికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మండల నాయకులు నవదుర్గ సేవ సమితి సభ్యులు భవాని దీక్ష స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు ప్రాచీన విలువిద్య అకాడ..

**-సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆసంపల్లి శ్రీనివాస్..**

**- 200 మంది క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ..**

**గోదావరిఖని, జనంసాక్షి:** ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం.. ఆత్మరక్షణకు ఉపయోగపడే ప్రాచీన యుద్ధకళ అకాడ అని పెద్దపెల్లి జిల్లా సైకిల్ అసోసియేషన్ అధ్యక్షుడు అసంపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో జై భారత్ హనుమాన్ అకాడ టీం 200 మంది క్రీడాకారులకు ఆసంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మాసంపల్లిఆసంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... నేటి సమాజంలో బాలబాలికలు అందరు కూడా అకాడ విద్యలో శిక్షణ పొందాలని పిలుపునిచ్చారు. అకాడ విద్యలో శిక్షణ పొందే వారికి తన సహకారం ఉంటుందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకోనీ ప్రతి పాఠశాలలో ప్రాచీన యుద్ధ కళలను ప్రోత్సహిస్తూ శిక్షణ ఇప్పించాలని శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రాచీన యుద్ధకళల శిక్షణ కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సహకారం ఉంటుందని తెలిపారు. గడిచిన నాలుగు దశాబ్దాలుగా జై భారత్ హనుమాన్ అకాడ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక అకాడ ప్రదర్శన నిర్వహిస్తారు. అకాడ మాస్టర్ మచ్చ శంకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మచ్చ విశ్వాస్, నాతరి ఆదిత్య, పల్లె ప్రశాంత్, నంబయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





## నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు..

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లెనిన్ నగర్, రామగుండం ఏ- పవర్ హౌస్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రామగుండం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలను పరిశీలించి, భక్తులకు సేవలందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. పండుగల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీలు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఉత్సవ నిర్వాహకులతో, స్థానిక నాయకులతో ఆప్యాయంగా మాట్లాడి నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న జగిత్యాల జిల్లా తొలి చైర్పర్సన్ దావ వసంత సురేష్

**రాయికల్,అక్టోబర్ 18 జనంసాక్షి:** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజున మహా అన్నవితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా తొలి చైర్పర్సన్ దావసంత సురేష్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నవదుర్గ సేవ సమితి తరపున దావ వసంత సురేష్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామ నాయకులు నవదుర్గ సేవ సమితి సభ్యులు భవాని దీక్ష స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ బోగ శ్రావణి



**రాయికల్ అక్టోబర్ జనం సాక్షి :** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో నవదుర్గ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్. బోగ శ్రావణిఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా కోశాధికారిఅనిత, కెటిఎమ్ రవి,రాజశేఖర్, బాలే రాజు, ఆశాలు, రమేష్, మణికంత, శేఖర్, ఆదర్శ్, రామకృష్ణ, నాగరాజు, మరియు సేవా సమితి అధ్యక్షులు సంజీవ్ ఓ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ సొంత గ్రామంలోనే పేదలకు అన్యాయం

**- ఎమ్మార్పీఎస్ మండల ఇన్ చార్జ్ దయ్యాల నారాయణ ఆరోపణ**



**రుద్రంగి, అక్టోబర్ 18( జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంతో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సొంత గ్రామమైన రుద్రంగిలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో తీవ్ర అక్రమాలు జరిగాయని, నిజమైన నిరుపేదలకు న్యాయం జరగడం లేదని ఎమ్మార్పీఎస్ రుద్రంగి మండల ఇంచార్జ్ దయ్యాల నారాయణ ఆరోపించారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అర్హులైన నిరుపేదలకు ప్రాధాన్యత లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల అనుచరులు, కార్యకర్తలకు ఇళ్లు కేటాయించారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయని, దీనిపై అధికారులు సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రుద్రంగి మండలంలో సొంత ఇల్లు లేక అనేక ఎస్సీ, ఎస్టీ కుటుంబాలతో పాటు ఇతర నిరుపేద కుటుంబాలు ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు ఏ పార్టీ సొంత ఆస్తి కాదని, ప్రజల పన్నులతో నడిచే ప్రభుత్వ సంక్షేమ పథకమని స్పష్టం చేశారు. అర్హతే ప్రామాణికంగా తీసుకొని, రాజకీయాలకు అతీతంగా, ఎలాంటి పక్షపాతం లేకుండా ఇళ్లను కేటాయించాలని కోరారు. కావున గత కేటాయింపులపై విచారణ జరిపి, రుద్రంగి మండలంలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరారు.